CAREERINDIA

Total No. of Questions : 52 ]
Total No. of Printed Pages : 4 ]

**Code No. 05**

**March, 2010**

# TELUGU

Time : 3 Hours 15 Minutes ] [ Max. Marks : 100

I. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

1) తిక్కన బిరుదులేవి ?

2) శ్రీనాథుని కాలమేది ?

3) శివధనుస్సును విరిచిందెవరు ?

4) రఘునాథుని సమస్యను పూరించినదెవరు ?

5) స్వాతంత్ర్యం అచ్చి రానిది ఎవరికి ?

II. ఈ క్రింది ప్రశ్నలకు ఒక్కొక్క వాక్యములో సమాధానములు వ్రాయునది : 5 × 1 = 5

6) పరవస్తు చిన్నయ సూరి రచించిన మీ పాఠ్యభాగమేది ?

7) తెలుగు కవులలో మొదటి ఫోషను తెచ్చిన కవి ఎవరు ?

8) తెలుగువారు దేనికి మరిగి తెలుగును కించపరిచారు ?

9) సామెతలు ఎటువంటివి ?

10) రక్తదానం వల్ల ఎయిడ్స్ వస్తుందా ?

III. ఈ క్రింది పద్యాలలో ఒకదానిని పాదభంగము లేకుండా పూరించునది : 1 × 4 = 4

11) అజినాషాఢ ........................... వనాంతంబునన్.

12) స్వాగతమో ........................... సభా ముఖమ్మునన్.

[ Turn over

www.careerindia.com

CAREERINDIA



IV. ఈ క్రింది పద్యములలో *ఒకదానికి* భావము వ్రాయునది : 1 × 5 = 5

13) ద్రోవది బంధురంబయిన క్రొమ్ముడిగ్రమ్మన విడ్చి వెండ్రుకల్
దావల చేత బూని యసి తచ్ఛవి బోల్చు మహాభుజంగమో
నావిల సిల్ల వ్రేలగ మనంబున బొంగు విషాద రోషముల్
గావగ లేక బాష్పములు గ్రమ్మగ దిగ్గన లేచి యార్తయై.

14) ఎంతటి మాట హస్తి నగరేశ్వరు పట్టపు రాణి యట్టులే
కాంతగృహమ్ములోన నిజ కాంతుడు లేని నిశీథి ఏక శ
య్యాంతర వర్తియై తమిని అన్యునితో చదరంగమాడునా
వింతను తొంగి చూచె లిను వీథిని తారలు పుల్కరించుచున్.

V. ఈ క్రింది వానిలో *రెండింటికి* సమాధానాలు వ్రాయునది : 2 × 5 = 10

15) ద్రౌపది వేణి ముడి విప్పి ఏమన్నది ?

16) భానుమతి కర్ణుల సంభాషణా క్రమాన్ని వ్రాయుము.

17) ఖడ్గ తిక్కనను తల్లి అవమానించిన విధం వ్రాయుము.

VI. ఈ క్రింది ప్రశ్నలలో *రెండింటికి* సమాధానములు వ్రాయునది : 2 × 5 = 10

18) పావురాలకు కలిగిన ఆపద ఏలాంటిది ?

19) పునశ్చరణ మంటే ఏమిటి ? దానివలన కలిగే ఫలితాలు ఏమిటి ?

20) ఎయిడ్స్ వ్యాధి ఎట్లు వ్యాపిస్తుందో వివరించండి.

VII. ఈ క్రింది వానిలో *మూడింటికి* సందర్భసహిత వ్యాఖ్యలు వ్రాయునది : 3 × 3 = 9

21) తండ్రి ప్రక్క నిలుచున్నది ముద్దుల పెండ్లి కూతురై.

22) బాధ్యత ఎరుగని స్వేచ్ఛ బానిసత్వ లక్షణము.

23) కవిత్వంలో జీవమనండి, రసమనండి అది ఉంటే చాలదా ?

24) ఇంట గెలిచి రచ్చ గెలవ మన్నట్లు.

25) పులి కడుపున లేడి పిల్ల పుట్టదు.

26) ఇది మా వంశమునకు మాయని మచ్చ.

www.careerindia.com

CAREERINDIA



VIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయుము : 1 × 9 = 9

27) విశ్వనాథ నాయకుని రాజభక్తి

28) తిమ్మరుసు పాత్ర చిత్రణం

29) శ్రీకృష్ణదేవరాయల రాజనీతి

IX. ఈ క్రింది వానిలో మూడింటిని విడదీసి సంధి పేరు, సూత్రం వ్రాయుము : 3 × 2 = 6

30) ఖండాంతరము

31) రాజేంద్ర

32) వనౌషధి

33) అభ్యుదయము

34) వాఙ్మయము

35) మనస్తాపము

X. ఈ క్రింది వానిలో నాల్గింటికి విగ్రహవాక్యములు వ్రాసి, సమాసములను పేర్కొనుము : 4 × 1 = 4

36) అన్నదమ్ములు

37) నవగ్రహములు

38) తురంగశ్రేణి

39) లేతనవ్వు

40) అనుదినము

41) తరళాక్షి

XI. ఈ క్రింది వానిని గణవిభజన చేసి, యతిని గుర్తించి, అది ఏ పద్యపాదమో తెలుపుము : 4

42) ‘‘పరమ పావనుడయ్యెనో పద్మనయన’’

XII. ఈ క్రింది వానిలో అలంకారాన్ని వివరించుము : 4

43) కొమ్ము ఏనుగులవంటి రాచ వస్తాదులెందరో లేచినారు.

XIII. ఈ క్రింది వానిలో ఒకదానిని గురించి వ్రాయుము : 1 × 9 = 9

44) కంప్యూటర్ విద్య

45) జాతీయ సమైక్యత

46) విద్యార్థులు - క్రమశిక్షణ



www.careerindia.com

CAREERINDIA



XIV. 47) ఈ క్రిందివానిని సంక్షిప్తీకరించండి : 5

పూర్వ కాలంలో వేడుకలు, వినోదాలు ఎట్లు ఉండెడివో, పండుగ పబ్బములలో ప్రజలు ఎట్లు కాలం గడుపుచు వచ్చిరో తెలిసికొనుటకు ఆధారాలు లేవు. అయినను మన ప్రాచీన ప్రబంధముల ననుసరించి కొంత తెలిసికొనుటకు అవకాశము కలదు. ప్రాచీన కాలంలో వసంతోత్సవ, శరదుత్సవ దినములు గొప్ప వేడుక దినములు. వసంతోత్సవము మన దేశంలో ఇప్పటికి వేయి సంవత్సరములకు పూర్వము నుండి జరుగుచు వచ్చినను కొండవీటిని పరిపాలించిన రెడ్డి రాజుల కాలము నుండి దానికి క్రొత్త యందమును, అపూర్వ శోభయు వచ్చినది. వసంతోత్సవమునకు పిదప చెప్పదగిన ఉత్సవము శరదుత్సవము. శరదృతువులో జరుగు ఈ ఉత్సవమునకు మహాలక్ష్మి పండుగలని, దేవీ నవరాత్రములని పేరు. ఈ పండుగ దినములలో జనులు ఉన్నంతలో మంచి బట్టలు కట్టుకొని అలంకరించుకొని వేడుకలు వినోదములతో కాలం గడుపుదురు.

XV. 48) ఈ క్రింది విషయమును తెలుగునకు అనువదించునది : 5

The good and the bad are the two forces seen in nature. Conflict between these two is in the evidence everywhere. In Ramayana the good elements are designated as Rishis or the holy people. The bad are the Rakshasas as ever intent on aggression and menace to the good. The bad species are in evidence at all levels and they are all taken into account in Ramayana.

XVI. ఈ క్రింది వానిలో రెండు సామెతలను వివరించి వ్రాయునది : 2 × 3 = 6

49) కోటి విద్యలు కూటి కొరకే

50) దిక్కు లేనివారికి దేవుడే దిక్కు

51) మొక్కై వంగనిది మానై వంగునా ?

52) గతి లేనమ్మకు గంజే పానకం

www.careerindia.com